సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

రాజుబాబు నగర్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించిన పోలీసులు

- పత్రాలు లేని 20 బైకులు స్వాధీనం

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : రాబోవు జనరల్ ఎలక్షన్ ఫలితాల దృష్ట్యా బయట వ్యక్తుల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు రామచంద్రపురం పట్టణంలోని రాజుబాబు నగర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.దొర రాజు, రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ కే సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది మరియు కేంద్ర బలగాల సహాయంతో బుధవారం ఉదయం ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించగా సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 20 మోటార్ సైకిల్ ను స్వాధీనపరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారని డీఎస్పీ బి.రామకృష్ణ తెలిపారు. సదరు వాహనాల యజమానులు సరైన పత్రాలు తీసుకురావాలని లేని యెడల రికార్డు లేని మోటార్ సైకిల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కొత్తగా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు బయట నుంచి వచ్చి రాజుబాబు నగర్ నందు ఉంటున్నట్లయితే వారి వివరాలను తెలియపర్చాలని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.రామకృష్ణ తెలిపారు.

ప్రజాతీర్పును శిరసావహించాల్సిందే

- జూన్ 6వరకు మోడల్ కోడ్ అమల్లో ఉంది
- రాజకీయ పార్టీ నాయకులు పోలీసులకు సహకరించాలి
- కేసు నమోదు చేస్తే కష్టాలే
- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపు

కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : గెలుపు, ఓటములు సహజమని, ఏ పార్టీ అభ్యర్థులు గెలిచిన రాజకీయ పార్టీ నాయకులు సమన్వయంతో పోలీసులకు సహకరించాలని జిల్లాఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం రమణయ్యపేటలో ఉన్న స్థానిక స్పందన పంక్షన్ హాలు నందు కాకినాడ రూరల్ నియోజకవర్గంకు చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులకు శాంతి భద్రతల పరిరక్షణ పై జిల్లా ఎస్పీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... మే 13వ తేదీపోలింగ్‌కు సహకరించిన రాజకీయ పార్టీనాయకులకు అభినందనలు తెలిపారు.కాకినాడ రూరల్ నియోజక ్వర్గంలో ప్రశాంతవాతావరణంకుఅన్ని పార్టీనేతలు సహకరించాలని, ఒకవేళ కేసులు గనక నమోదవుతే వారికి మరిన్ని కష్టాలు ప్రారంభమవుతాయని కాక ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో 144 సెక్షన్ నిబంధన అమలులో ఉందని అందువల్ల ప్రజలు గుంపులుగా గుమ్మిగూడ వద్దని కోరారు. కాకినాడ రూరల్ ప్రజలకు ఎన్నికల నియమావళిపై ఆయన అవగాహన కల్పించారు. ఎన్నికల ఫలితాలు అనంతరం కూడా జూన్ 6 వరకు ఎన్నికల నియమావళి అమల్లో ఉంటుందని అంతవరకు ఎవరూ కూడా ఎటువంటి దాడులు, దౌర్జన్యాలకు పాల్పడవద్దని అలాగే సంబరాలు చేసుకొని ఇతరులను ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. కేసు కనుక తాము నమోదు చేస్తే వారికి మరిన్ని కష్టాలు మొదలవుతాయని ఆ తర్వాత తమ చేతుల్లో ఏమీ ఉండదంటూ చెప్పారు. కేంద్ర ఎన్నికల కమిషన్ కేసులు నమోదవుతే వాటిని చాలా సీరియస్గా పరిగణిస్తుందని అందువల్ల ఎన్నికల కోసం స్నేహితులను ఇతర పరిచయస్తులను దూరం చేసుకోవద్దన్నారు. ఎవరు గెలిచినా కాకినాడ రూరల్ ప్రజలు ఇచ్చిన తీర్పుగానే కట్టుబడి ఉండి ఆనందం వ్యక్తం చేయాలని సూచించారు. ఒకరిపై ఒకరు కేసులు నమోదు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో మంచి స్నేహితులు మాదిరిగా కలిసి ఉండాలని ఎస్పి హితవు పలికారు. హద్దు మీరితే కేసులు నమోదు చేస్తామని వాటి వల్ల ముందు కాలంలో సమస్య తీవ్రంగా ఉంటుందని ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించా రు.అవ గాహన కార్యక్రమంలో కాకినాడ డిఎస్పి కె హనుమంతరావు, సర్పవరం సి.ఐ వై.ఆర్.కె.శ్రీనివాస్, రూరల్ సిఐ శ్రీనివాస్, కాకినాడ రూరల్ నియోజకవర్గంకు చెందిన పోలీస్ స్టేషనులకు చెందిన ఎస్సైలు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృశ్రీ వెంగమాంబ జయంతి

కాకినాడ, మేజర్ న్యూస్ : రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 294వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ 1730లో జన్మించిన వెంగమాంబ తెలుగు కవయిత్రి, తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మహా భక్తురాలని అన్నారు. ఈమె తన జీవితాంతం శ్రీ వెంకటేశ్వరస్వామిని ఆరాధించారని అన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆమెకు కలలో కనిపిస్తారనే ప్రచారం కూడా ఉందన్నారు. ఈమె ప్రతి రాత్రి ఊరేగింపుగా తన ఇంటి ముంగిటకు వచ్చే భోగ శ్రీనివాసమూర్తికి వెండి పళ్లెంలో ముత్యాల హారతి ఇచ్చేవారని అన్నారు. వెంగమాంబ గంభీరమైన యోగ రహస్యాలను సరళ సుందరమైన భావ మధురమైన శైలిలో వివరించారని అన్నారు. ఈమె రచించిన శ్రీకృష్ణ మంజరి చాలా ప్రశస్తమైన కావ్యమని అన్నారు. వెంకటాచాల మహత్యాన్ని కూడా రచించారని అన్నారు. దీనిలో పద్మావతి శ్రీనివాసుల వివాహ వృత్తాంతాన్ని ఎంతో రమణీయంగా రూపొందించారని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జి.భారతి కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు జి.భారతి సిద్ధాంత వ్యాసం "ఏన్ ఎన్‌హాన్స్‌డ్ కస్టమర్ చర్న్ ప్రిడిక్షన్ సిస్టమ్ యూజింగ్ ఎన్‌సెంబ్లింగ్ ఆఫ్ స్వార్మ్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా మైనింగ్ టెక్నిక్స్ : ఏన్ అప్లికేషన్ టు టెలీకాం డేటా" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. జి.భారతి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్ మురియు గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ.జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు

జీవవైవిధ్యానికి కృషి చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : భూమిపై ఉన్న ప్రతి జీవి మానవుడికి ఏదో ఒకరూపంల ఉపయోగపడుతున్నందున వాటిని కాపాడడానికి అందరూ కృషి చేయాలని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అభివృద్ధి పేరిట సహజ వనరులైన మట్టి, గాలి, నీరు, జంతు, వృక్షజాతులను అస్థిరమైన పద్ధతిలో వినియోగించడం వలన జీవవైవిధ్యం దెబ్బతిని సముద్రమట్టం పెరగడం, వరదలు రావడం, హిమపాతాలు కరగడం వంటివి జరుగుతున్నాయని అన్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడడానికి చట్టరీత్యా రక్షణ కూడా ఉందని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, అడబాల రత్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్ సందర్శించిన జెసి, ఆర్‌ఓ

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జేఎన్టీయూకే ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ సెంటర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి బుధవారం సందర్శించారు. సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావుతో కలిసి కౌంటింగ్ సెంటర్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ సందర్భంగా విధి నిర్వహణలో ఉండే సిబ్బందికి, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అక్కడి అధికారులు, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. వీరి వెంట ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు, ఇతర ఉద్యోగులు ఉన్నారు.

ప్రవచనకర్త చాగంటి అనుగ్రహ భాషణం

కాకినాడ, మేజర్ న్యూస్ : కొచ్చర్లకోట రామరాజు కీర్తనలను పుస్తక రూపంలో తీసుకురావాలని ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. న్యూఢిల్లీకి చెందిన కొచ్చర్లకోట రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని సూర్య కళామందిర్‌లో కొచ్చర్లకోట రామరాజు జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాగంటి కోటేశ్వరరావు, ఆర్ఎస్ఎస్ అఖిలభారత ప్రతినిధి వారణాసి రామ్ మాధవ్, నార్త్ ఈస్ట్ డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీవీఎస్ఎన్ఎల్ మూర్తి, మధురపూడి సుందర స్వామీజీలు హాజరయ్యారు. ట్రస్ట్ చైర్మన్ కొచ్చర్లకోట ప్రభాకర సుందర్రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు చేతులమీదుగా కొచ్చర్లకోట రామరాజు కీర్తనలను ఆన్‌లైన్ వేదికగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ కీర్తనలకు భగవంతుడు సైతం ప్రీతి పొందుతాడని అందుకు అనేకమంది వాగ్గేయకారులే నిదర్శనం అన్నారు. దేవతామూర్తులు సైతం సంగీతాన్ని గానం చేస్తూ ఉండడం చూస్తుంటామన్నారు. రామ్ మాధవ్ మాట్లాడుతూ కొచ్చర్లకోట రామరాజు వంటి వాగ్గేయకారుడు కోనసీమ వాసిగా ఎందరో సంగీత విద్వాంసులను తయారుచేసిన గొప్ప విదూషమణి అన్నారు. అనంతరం అతిథులను ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా పెద్దాడ సూర్యకుమారి శిష్య బృందం రామరాజు కీర్తనలను అలాపించి అలరింపజేశారు. కార్యక్రమంలో అనేకమంది నగర ప్రముఖులు, సంగీత విద్వాంసులు హాజరయ్యారు.

డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఆహ్వానం

కాకినాడ, మేజర్ న్యూస్ : 2024-25 విద్యా సంవత్సరమునకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు/కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో ప్రవేశము కొరకు మార్చి 10వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన ప్రవేశములు కల్పించడం జరిగిందని, ఇంకను మిగిలియున్న ఖాళీలను ప్రవేశ పరిక్ష రాసి సీటు పొందని విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతిలో పొందిన మార్కుల మెరిట్ ప్రాతిపదికన ప్రవేశము కొరకు జరుగు స్పాట్ అడ్మిషన్ బాలురు మరియు బాలికలకు డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాల సాంబమూర్తినగర్ నందు తేది: 25.05.2024 అనగా శనివారం నాడు ఉదయం 10.00 గంటల నుండి కౌన్సిలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించబడునని, కావున అర్హత కలిగిన ప్రవేశము పొందగోరు విద్యార్థిని విద్యార్థులు తగిన దృవపత్రములతో హాజారు కావలసినదిగ జిల్లా సమన్వయ అధికారి జి.వెంకటరావు ఒక ప్రకటనలో కోరారు.

బాలురు ఖాళీల వివరములు :లక్ష్మీ నరసాపురంలో సిఇసి గ్రూప్ నందు ఎస్సి-12, ఎస్టి-02, బీసీ-02, బీసీసీ-03, ఓసి-01 మరియు ఎం.ఇ.సి నందు ఎస్సీ-22, ఎస్టీ-03, బీసీ-01, బీసీసీ-03; ఏ.మల్లవరంలో ఎంపీసీ గ్రూప్ నందు ఎస్సీ-19, ఎస్టీ-02, బీసీసీ-05, బైపిసి నందు ఎస్సీ-02, బీసీసీ-02, బీసీ-01; గోడిలో ఎంపీసీ గ్రూప్ నందు ఎస్సీ-07, బీసీసీ-05, బైపిసి గ్రూప్ నందు ఎస్సీ-15, ఎస్టీ-01, బీసీసీ-05; పి.గన్నవరంలో సీఈసీ గ్రూప్ నందు ఎస్సి-14, ఎస్టి-01, బిసిసి-05, ఎంపీసీ గ్రూప్ నందు ఎస్సీ-23, ఎస్టీ-02, బీసీసీ-05, బీసీ-02; కొత్తూర్ బైపీసీ గ్రూప్ నందు ఎస్సీ-05, ఎస్టీ-03, బీసీసీ-10, బీసీ-01; ద్రాక్షారామంలో బైపీసీ గ్రూప్ నందు ఎస్సీ-06, ఎస్టీ-02, బీసీసీ-04, ఓసి-01, సీఈసీ గ్రూప్ నందు ఎస్సి-21, ఎస్టి-02, బీసీసీ-03, బీసీ-02 ఖాళీలు ఉన్నాయన్నారు.బాలికలు ఖాళీల వివరములు : వీరలంకపల్లి బై.పి.సి గ్రూప్ నందు ఎస్సీ-01, గోడి ఎమ్.పి.సి గ్రూప్ నందు ఎస్సీ-02, తుని సి.ఇ.సి గ్రూప్ ఎస్సీ-02, బిసి సి-02, ఎమ్.ఈ.సి ఎస్సీ-03, బిసి సి-05, చొల్లంగిపేట సి.ఇ.సి గ్రూప్ ఎస్టీ-02, ఓసీ-01, హెచ్ఇసి ఎస్సీ-10, ఎస్టీ-02, బిసి సి-05 ఖాళీలు ఉన్నాయని తెలిపారు.ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థిని/విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని జిల్లా సమన్వయ అధికారి జి.వెంకటరావు తెలియజేశారు.

ఆరోగ్యశ్రీ వైద్య సేవలు బిల్లులను తక్షణమే మంజూరు చేయాలి

- ప్రైవేట్ హాస్పిటల్‌లో పేద ప్రజల వైద్య సేవలకు భంగం కలిగించకండి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్

కాకినాడ,మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ సేవలు బడుగు,బలహీన వర్గాల పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అటువంటి వైద్య సేవల నిలుపుదల చేయడం చాలా బాధాకరమని, ఆరోగ్యశ్రీ వైద్యం నిమిత్తం బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పత్రిక ప్రకటన చేశారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని అనేక ప్రైవేట్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ఈనెల 22 నుండి అన్ని ప్రైవేట్ హాస్పిటల్లో వైద్య సేవలు నిలుపుదల చేశారని, ఈ వైద్య సేవలు నిలుపుదల చేయడం వల్ల అనేక పేద ప్రజలు కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఎమర్జెన్సీ ఆపరేషన్ సైతం క్యాన్సల్ చేస్తున్నారని, దీని కారణం ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రైవేట్ హాస్పిటల్లో పేద ప్రజల నిమిత్తం ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందుబాటులో ఉంటున్నాయని, వారి బిల్లులు తక్షణమే చెల్లించి ఆ సేవలను కొనసాగించేలా ఎలక్షన్ కమిషనర్ చొరవ చూపి ప్రైవేటు హాస్పటల్ డాక్టర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని పెండింగ్ బిల్లులు తక్షణమే మంజూరు చేయాలని ప్రసాదన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ వైద్యసేవలు అవకాశాలు కల్పించిన ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు ప్రభుత్వం లేనప్పుడు పేద ప్రజలను ఇబ్బందులు గురి చేయడం సరైనది కాదని, ఏ ప్రభుత్వం అధికారంలో వస్తుందో తెలియని సందర్భంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలుపుదల చేయడం సిగ్గుచేటని, ఎలక్షన్ రిజల్ట్ వచ్చిన తర్వాత ఆ వచ్చే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి బిల్లులు ఆమోదించే విధంగా డాక్టర్ల నిరసన తెలియజేయాలని, అలా కాకుండా ఇలాంటి సందర్భంలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలకు అంతరాయం కలిగించడం దుర్మార్గమని ఆయన అన్నారు. దయచేసి ఇప్పటికైనా ప్రైవేట్ ఆస్పత్రిలో పేద ప్రజలను ఇబ్బందులు గురి చేయకుండా అన్ని ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కొనసాగించాలని ప్రసాదన్నారు.

'స్పందన' కు ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని గ్రామ సర్వే యర్లు, వ్యవసాయ, పశు సంవర్ధక సహాయకు లతో ఎంపిడిఓ బి.కృష్ణమో హన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర అవసరాల పరిష్కారం కోరుతూ సమర్పించిన స్పందన అర్జీలు సకాలంలో ప్రాధాన్యతా క్రమంలో విచారణ జరిపి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఎక్కువ అర్జీలు భూమి సరిహద్దు, ఇంటి స్థలం సరిహద్దుల నిర్ధారణ కోరుతూ వస్తున్నందున సర్వేయర్‌లు వీటిపై దృష్టి పెట్టాలన్నారు. మిగ్ జాం తూఫాన్‌లో నష్టపోయిన రైతుల ఖాతాల్లో నష్ట పరిహారం జమ చేసినందున బ్యాంక్ అకౌంట్ సమస్యలు ఉన్న రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సహాయకులకు సూచించారు. వీధి కుక్కల బెడద ఎక్కువుగా ఉన్నందున స్వచ్ఛంద సంస్థల సహకారంతో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడానికి చర్యలు చేపట్టాలని పశు సంవర్ధక సహాయకులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, సచివాలయం సిబ్బంది నాగేశ్వరి, శ్వేత, అపర్ణ, గణేష్, ఈశ్వర్, విజయ, మేఘన, శ్రావణి, సత్యనారయణ, సాగర్ పాల్గొన్నారు.

ఏడవరోజు ప్రశాంతంగా ముగిసిన ఏపి ఈఏపిసెట్-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ & ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసెట్)-2024 ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఏడవ రోజు మే 22వ తేదీ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మరియు హైదరాబాద్‌లో ప్రశాంతంగా జరిగినట్లు ఏపి ఈఏపిసెట్ చైర్మన్ మరియు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఏడవ రోజు బుధవారం ఉదయం 30,173 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,203మందిపరీక్షకు హాజరయ్యారని, 1970మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 93.47శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 30,533 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 28,784 మంది పరీక్షకు హాజరయ్యారని, 1749మంది గైర్హాజరు కాగా మొత్తం 94.27శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 60,706మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 56,987మంది పరీక్షకు హాజరయ్యారని, 3719మంది గైర్హాజరు కాగా 93.87శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఏడవ రోజు బుధవారం ఉదయం 927 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 887 మంది పరీక్షకు హాజరయ్యారని, 40మంది గైర్హాజరైనట్లు ఏపి ఈఏపిసెట్ కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు. మొత్తం 95.69శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 934మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 913 మంది పరీక్షకు హాజరయ్యారని, 21మంది గైర్హాజరు కాగా మొత్తం 97.75శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. మొత్తంగా 1,861మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 1,800మంది పరీక్షకు హాజరయ్యారని, 61మంది గైర్హాజరు కాగా 96.72శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు కన్వీనర్ ప్రొ.కె.వెంకటరెడ్డి తెలిపారు.

అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : వృద్ధురాలిపై జరిగిన అత్యాచారం కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు దిశా డిఎస్పి ఆర్. రామచంద్రరావు తెలిపారు. గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ లో బుధవారం డి.ఎస్.పి విలేకరులతో మాట్లాడుతూ రైల్వే స్టేషన్ సమీపంలో గొల్లప్రోలుకి చెందిన ఒక రైతు మకాం దొడ్డిలో నివాసం ఉంటున్న వృద్ధురాలిపై గడిచిన ఆదివారం అర్ధరాత్రి సామర్లకోటకు చెందిన తోట శేఖర్, తొండంగి మండలం ఏవి నగరం గ్రామానికి చెందిన కాచిపోయిన గంగాధర్ మద్యం మత్తులో అత్యాచారానికి పాల్పడ్డారని డిఎస్పీ తెలిపారు. బాధితురాలు కుమారుడు దొరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నామని తెలిపారు. నిందితులు రైల్వే స్టేషన్ వద్ద సంచరిస్తున్నట్లు సమాచారం రావడంతో ఇరువురిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పి పేర్కొన్నారు. నిందితులు ఇరువురిని గురువారం పిఠాపురం కోర్టులో హాజరు పరుస్తున్నట్లు డి.ఎస్.పి. తెలిపారు.ఈ సమావేశంలో పిఠాపురం సిఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర కుటుంబాన్ని పరామర్శించిన జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తండ్రి మండపాక పద్ద రాజు ఇటీవల మరణించారు. బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ రామవరం గ్రామంలోని అప్పన్న దొర కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పద్దరాజు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జేవిఆర్ గ్రూప్స్ అధినేత జీను మణి బాబు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు, జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షులు పాంద్రంగి రాంబాబు, దాపర్తి సీతారామయ్య, పీల మహేష్, బోదిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి, సీరపు బాలు రెడ్డి, చెలికాని హరిగోపాల్, కోడూరి రమేష్, గ్రామ టిడిపి అధ్యక్షులు మండపాక పెద్దకాపు, మండపాక భద్రంపాల్గొన్నారు.

'ఆరోగ్య శ్రీ' సేవలను ప్రయివేట్ ఆసుపత్రులు యధావిధిగా కొనసాగించాలి

కాకినాడ,మేజర్న్యూస్ : జిల్లాలోని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రయివేట్ ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని,ప్రజలకు ఆరోగ్య శ్రీపథకం ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలను ప్రయివేట్ ఆసుపత్రులు యధావిధిగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ కోరారు.

బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ జె.నివాస్ జిల్లాలోని డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఆరోగ్య సేవలు అందిస్తున్న ప్రయివేట్ ఆసుపత్రుల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సెప్టెంబరు నెల నుండి తమకు బిల్లుల చెల్లింపు పెండింగ్ పడిననందున, ఆర్థిక భారం కారణంగా ఆరోగ్య శ్రీ పథకం క్రింద సేవలునిలిపివేయాలనిప్రయివేట్ఆసుపత్రులు నిర్ణయించిన నేపద్యంలో ఈయన ఈ అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం క్రింద సుమారు 3250 చికిత్సలను పేదలకు ఉచితంగా అందిస్తూ సాలినా 3వేల కోట్లు వెచ్చిస్తూ దేశంలోనే ఆదర్శంగా, అందరికీ ఆరోగ్యం అందించేలక్ష్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేరువలో నిలించిందన్నారు.ఈ కృషిలో ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, ప్రయివేట్ నెట్ ఆసుపత్రులు కీలక భూమిక వహిస్తున్నాయని అభినందిస్తూ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మెరుగైన పేకేజి చెల్లింపులను ప్రభుత్వం నెట్ వర్క్ ఆసుపత్రులకు అందిస్తోందన్నారు. వివిధ కారణాల వల్ల ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు గత కొద్ది కాలంగా చెల్లింపులు జాప్యం జరుతున్న దృష్ట్యా, బిల్లులనత్వరచెల్లింపులకుప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే ఇంటెర్మ్ చెల్లింపు జారీ చేసిందన్నారు. అనంతరం ఆరోగ్య శ్రీ పథకం అమలులో నెట్ వర్క్ ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలు ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు సుమారు 106 కోట్లు చెల్లింపు జరుపవలసి ఉండగా, ఇందులో 75 కోట్లు మేరకు ప్రయివేట్ ఆసుపత్రులకు చెల్లించాల్సి ఉందనని అసుపత్రుల ప్రతినిధులు తెలియజేశారు. 45 రోజులలోపు బిల్లులు చెల్లింపు అందనందున ఆర్థికపరమైనఒడిదుడుకులు ఎదుర్కొం టున్నామని, కన్సల్టెంట్ వైద్యులకు, సిబ్బందికి జీతాలు, మందులు సరఫరా చేసే వెండర్లకు బిల్లులు, బ్యాంకు రుణాలు చెల్లించ లేక పోతు న్నామని, ఈ కారణంగా తమ ఆసుపత్రుల సేవలపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఆర్థిక వత్తిడి వల్ల తమ ఉనికికే సవాలు ఎదురౌతోందని ఆసుపత్రుల ప్రతినిధులు జిల్లా కలెక్టరుకు తమ సమస్యలను విన్నవించారు. అలాగే వివిధ సేవలకు నిర్ణయించిన పేకేజీ మొత్తాలు సహేతుకంగా లేవని వాటిని

రివైజ్ చేయాల్సి ఉందని, అందిస్తున్న సేవల నాణ్యత ఆధారంగా ఆసుపత్రుల గ్రేడింగ్ చేయాలని కోరారు. ప్రయివేట్ ఆసుపత్రుల సమస్యలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి నివేదిస్తామని, ప్రజారోగ్య పరిరక్షణ ప్రాధాన్యత దృష్ట్యా ఎటువంటి అంతరాయం లేకుండా ఆరోగ్య శ్రీ పథకం క్రింద సేవలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ నివాస్ జిల్లాలోని నెట్ వర్క్ ప్రయివేట్ ఆసుపత్రులను కోరారు. ఈ సమావేశంలో ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. పి.రాధాకృష్ణ, డిఎంహెచ్ఓ డా. జె.నరశింహనాయక్, ఐఎంఎ, ప్రయివేట్ నెట్ వర్క్ ఆసుపత్రుల ప్రతినిధులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

- ద్రాక్షారామ ఎస్ఐ జి.సురేంద్ర

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రామచంద్రపురం మండలంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగిందని ద్రాక్షారామ ఎస్ఐ జి.సురేంద్ర బుధవారం విలేకరులకు తెలిపారు. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. సోషల్ మీడియాలో పార్టీలను, వ్యక్తులను ఆధారంగా చేసుకుని రెచ్చగొట్టే పోస్టులు పెట్టినవారిపైనా చర్యలు ఉంటాయన్నారు. అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెట్రోలు బంకుల్లో లూజు అమ్మకాలు (వాహనాల్లో కాకుండా టిన్నులు, బాటిల్స్ లో) నిషేధించడం జరిగిందన్నారు. ఆ నిబంధనను ఎవరైనా వ్యతిరేకిస్తే చర్యలు తప్పమన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు బాణాసంచా విక్రయాలపైన కూడా నియంత్రణ ఉందని.. బాణాసంచా అమ్మకందారులు నిబంధనలను పాటించకపోతే వారిపైన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు ఆహ్వానం

కాకినాడ, మేజర్ న్యూస్ : 2024-25 విద్యా సంవత్సరమునకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలలో ఐదవ తరగతి ప్రవేశం కొరకు మార్చి 10వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన ప్రవేశములు కల్పించడం అయినదని, ఇంకనూ మిగిలి ఉన్న ఖాళీలను ప్రవేశ పరీక్ష రాసి సీటు పొందని విద్యార్థిని/ విద్యార్థులకు మరియు ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థిని/విద్యార్థులకు ప్రవేశం కొరకు జరుగు స్పాట్ అడ్మిషన్, బాలురు మరియు బాలికలకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాల, పి.వెంకటాపురం, కాకినాడ జిల్లా నందు 24.05.2024 అనగా శుక్రవారం నాడు ఉదయం 10 గంటలనుండి బాలికలకు కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించబడునని, మరియు బాలురకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు కౌన్సెలింగ్ నిర్వహించి సీట్లు కేటాయించబడునని, కావున అర్హత కలిగిన ప్రవేశం పొందగోరు విద్యార్థినీ విద్యార్థులు తగిన దృవపత్రములతో హాజరు కావలసిందిగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమన్వయ అధికారి జి.వెంకట్రావు కోరారు.బాలురకు సంబంధించి 81 ఖాళీలు ఉన్నాయన్నారు. లక్ష్మీనరసాపురంలో బీసీసీ-1, గోడి బాయ్స్ ఎస్సీ-24, బిసి-3, బిసి సి-10, ఎస్టీ-5; పి.గన్నవరం ఎస్సీ-13, బీసీసీ-10, ఎస్టి-3, ఓసి-1; ద్రాక్షారామం ఎస్సీ-5, బీసీ-1, బీసీసీ-6 ఖాళీలు ఉన్నాయన్నారు.బాలికలకు సంబంధించి 173 ఖాళీలు ఉన్నాయన్నారు. వీరలంకపల్లి ఎస్సీ-17, బీసీసీ-3; చొల్లంగిపేట ఎస్సీ-33, బీసీసీ-10, ఎస్టి-4; ముమ్మిడివరం ఎస్సీ-26, బిసిసి-4, ఎస్టీ-3; రాజోలు ఎస్సీ-27, బిసిసి-9, ఎస్టి-5, ఓసి-1; గోడి ఎస్సీ-23, బిసి-2, ఎస్.టి-5, ఓసి-1 ఖాళీలు ఉన్నాయన్నారు. బాలికలకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు బాలురకు కౌన్సిలింగ్ జరుపబడునని తెలిపారు.

అశ్రునయనాల మధ్య మాజీ ఎమ్మెల్యే కృష్ణ బాబు అంత్యక్రియలు

కొవ్వూరు, మేజర్న్యూస్ : కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కృష్ణ బాబు అంత్యక్రియలు అశ్రు నయనాల మధ్య బుధవారం ఆయన స్వగ్రామమైన కొవ్వూరు మండలం దొమ్మేరులో నిర్వహించారు. హైదరాబాదులోని ఏఏజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున కృష్ణ బాబు మృతి చెందిన విషయం విదితమే ఈ నేపద్యంలో ఆయన మృతదేహాన్ని బుధవారం తీసుకొచ్చారు. రాజకీయ ప్రముఖులు, దొమ్మేరు పరిసర గ్రామాల ప్రజలు వెంటరాగా కృష్ణ బాబుకు ఆయనపెద్ద కుమారుడు తండ్రి చితికి నిప్పంటించి అంత్యక్రియలు పూర్తి చేశారు.

-కృష్ణబాబు కుటుంబానికి పలువురు ప్రముఖులు పరామర్శ

బుధవారం అంత్యక్రియలు నిర్వహించిన నేపథ్యంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుంచి వివిధ ప్రాంతాల నుంచి రాజకీయ ప్రముఖులు కృష్ణబాబు స్వగృహానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, చింతకాయలపాత్రుడు, వడ్డే శోభనాద్రి ఈశ్వరరావు, నన్నపనేని రాజకుమారి,పితాని సత్యనారాయణ, జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యే టీవీరామారావు, జొన్నకూటి బాబాజీ రావు, ఆరుమిల్లి రాధాకృష్ణ ఎమ్మెల్యేలు తలారి వెంకట్రావు, జి శ్రీనివాస్ నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థులు ముప్పిడి వెంకటేశ్వరరావు,కందుల దుర్గేష్, ముళ్ళపూడి బాపిరాజు,ముదునూరి నాగరాజు, బండి పట్టాభి రామారావు, గారపాటి వెంకటకృష్ణ, జిల్లా టిడిపి కార్యదర్శి కలగర రంగారావు, కొవ్వూరు టిడిపి దిసభ్య కమిటీ నాయకుడు జొన్నలగడ్డ చౌదరి, కంటమణి రామకృష్ణ, తదితరులు పాల్గొని కృష్ణ బాబుకు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కృష్ణబాబు మృతి పట్ల సానుభూతిని వ్యక్తం చేస్తూ కొవ్వూరు వాణిజ్య వర్గాలు పట్టణ బంద్ నిర్వహించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి - జిల్లా ఎస్పీ

కాకినాడ, మేజర్న్యూస్ : ఓట్లు లెక్కింపు రోజున జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ యస్.సతీష్ కుమార్ కోరారు. లెక్కింపు దృష్ట్యా శాంతిభద్రతల రక్షణ ముందస్తు చర్యలలో భాగంగా కాకినాడ పట్టణంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు లీడర్లతో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ సారధ్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం స్థానిక సూర్యకళామందిరంలో జరిగింది. సుమారు 500 మందికి పైగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు మరియూ ప్రధాన అనుచరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 6 వరకు ఎన్నికల కోడ్, 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్‌లు అమల్లో ఉన్నందున ప్రజలు నలుగురికి మించి ఒకచోట గుంపుగా చేరరాదని, కౌంటింగ్ రోజు అనవసరంగా రోడ్ల మీదకు వచ్చి గొడవలకు కారకులై క్రిమినల్ కేసుల్లో ఇరుక్కోవద్దని, రెచ్చగొట్టే చర్యలు, ఇతరులను కించపరిచే వ్యాఖ్యలు చేయరాదని అన్ని రాజకీయ పార్టీల వారు శాంతియుతంగా ఉండాలని ముందస్తు అనుమతులు లేకుండా ఊరేగింపులు, ర్యాలీలు చేయరాదన్నారు. జూన్ 6 వరకు నమోదయ్యే క్రిమినల్ కేసులన్నిటిని ప్రత్యేకంగా పరిగణించి ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో సదరు కేసులు అన్నిటిలో శిక్ష పడే విధంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాకినాడ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగించుటకు రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రజలు తమ వంతు పోలీసులకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్డీపీవో కె.హనుమంతరావు, పట్టణ ఇన్స్పెక్టర్‌లు, పోలీస్ సిబ్బంది మరియు 500 మందికి పైగా రాజకీయ పార్టీల నాయకులు, వారి ప్రధాన అనుచరులు పాల్గొన్నారు.

పార్టీ ఏజెంట్లు గమనించవలసిన అతి ముఖ్యమైన అంశాలు ఇవే!!

కాకినాడ, మేజర్ న్యూస్ : కౌంటింగ్ ప్రారంభమానికి ముందు, ఎన్నికల ఫలితాలు వెల్లడించే సమయంలో పార్టీ ఏజెంట్లు గమనించవలసిన అతి **ముఖ్యమైన అంశాలు ఇవి :**

1) ఫారం 17సీ మీ దగ్గర వుంచుకోవాలి. ఎన్నికల అయిన తేదీ నాడే ప్రిసైడింగ్ అధికారి ఏజెంట్లతో సంతకం చేసినదే మీరు తీసుకోవాలి. ఈ ఫారం 17సీ ఏజెంట్లు సంతకాలు లేనిదైతే ఏదో అవకతవకలు జరిగినట్లు భావించాలి.

2) ప్రతి పోలింగ్ కేంద్రం ఫారం 17సీ లో వున్న కంట్రోల్ యూనిట్ నెంబరు, మిషన్ పైన వున్న నెంబరు సరిచూసుకోవాలి. పోలింగ్ రోజున ఏదైనా సమస్య వచ్చినప్పుడు సీ.యు (కంట్రోల్ యూనిట్) మార్చినా అది ఫారం 17 సీ మార్చినట్లు చూపించివుండాలి. ఒక వేళ ఆ నెంబరు మ్యాచ్ కాకపోతే కౌంటింగ్ ఆపి ఆర్.ఓ. తో సంప్రదించి కౌంటింగ్ ప్రారంభించాలి.

3) ఫారం 17సీ లో నమోదైన ఓట్ల సంఖ్య మరియు సీ.యు (కంట్రోల్ యూనిట్) లో చూపిస్తున్న ఓట్ల సంఖ్య సమానంగా వుండాలి. ఒకవేళ లేకపోతే రిటర్నింగ్ అధికారిని అడిగి నివృత్తి చేసుకొన్న తర్వాత రిజల్ట్ కౌంటింగ్ ప్రారంభించాలి. ఈసారి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో రెవెన్యూ వారు ప్రిసైడింగ్ అధికారులకు సరైన శిక్షణ లేని కారణంగా కొంతమంది ప్రిసైడింగ్ అధికారులకు సీ.ఆర్.సీ గురించి (క్లోజ్ రిజల్ట్ క్లియర్) అర్థం కాక పోవడం వల్ల కొంత సమస్య వచ్చింది. వాస్తవంగా ఏజెంట్లు సమక్షంలో మాక్-పోల్ జరిపి అందులో వున్న ఓట్లను సీ.ఆర్.సీ చేసి వాస్తవ ఎన్నిక జరగాలి. ఒకవేళ సీ.ఆర్.సీ చేయని సందర్భంలో మాక్-పోల్ చేసిన ఓట్లను వి.వి.పాట్ నుండి వేరు చేసి సీల్డ్ కవర్ (వైట్ బాక్స్)లో వుంచిన వాటిని లెక్కించి, సీ.యులో వాస్తవంగా పోల్ అయిన గ్రాస్ ఓట్ల నుండి తీసివేసి నికరంగా వచ్చిన ఓట్లను తుది ఓట్లుగా పరిగణించాలి.

4)కంట్రోల్ యూనిట్ కు వున్న అన్ని సీళ్ళను ఫారం 17సీ లో వున్న నెంబర్లతో సరిగా వున్నాయా లేదా ఖచ్చితంగా సరిచూసుకోవాలి.

5) మిషన్ పైన సీళ్ళు ఏవైనా చిరిగివున్నాయా లేదా సరిగ్గా వున్నాయా?

తనఖీ చేసుకోవాలి.

6) కంట్రోల్ యూనిట్ పైన అన్ని సీళ్ళ పైన ఏజెంట్లు మరియు అధికారుల సంతకాలు వుంటాయి, అవి సరిగ్గా వున్నాయా లేదా సరిచూసుకోవాలి. అనుమానం వస్తే నివృత్తి చేసుకొన్న తర్వాతే కౌంటింగ్ ప్రారంభించాలి.7) పోలింగ్ సమయంలో ఏదైనా పోలింగ్ కేంద్రంలో సాంకేతిక కారణాలతో మరో మిషన్ వాడివుంటే, వాటి వివరాలు కూడా ఫారం 17సీ నమోదు చేసి వాటి వివరాలు కూడా సరి చూసుకోవాలి.

రిజల్ట్ బటన్ నొక్కిన తర్వాత గుర్తించవలసిన క్రింద అంశాలు :

మీ నియోజకవర్గంలో నోటాతో కలిపి పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్యను చూపించాలి.

9) పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల సంఖ్య 17సీలో పోలైన ఓట్లతో సమానంగా వుండాలి.

10)కంట్రోల్ యూనిట్ లో పోలింగ్ తేది, పోలింగ్ ప్రారంభం సమయం మరియు పోలింగ్ ముగింపు సమయం గంటలు మరియు సెకన్లతో సహా చూపిస్తుంది, వాటిని సరిచూసుకోవాలి.పైన తెలిపిన అన్ని విషయాలపైన మీరు సంతృప్తి చెందినట్లు అయితేనే ప్రతి రౌండ్‌లో మీరు కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించడానికి సంసిద్ధత తెలపాలి.

బహుముఖ ప్రజ్ఞాశాలి సుబ్బారావు డాక్టరేట్‌కు ఎంపిక

కొత్తపేట, మేజర్ న్యూస్ : కవి, గాయకుడు, నటుడు, అధ్యాపకుడు, పాత్రికేయుడు ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి అయినా వి.వి.వి.ఎస్ సుబ్బారావుకు గౌరవ డాక్టరేట్ లభించింది. సుబ్బారావు లో ఉన్న ప్రతిభను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ను ప్రతిపాదించింది.రావులపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన సుబ్బారావు చదువుతోపాటు విభిన్న కలలలో ప్రావీణ్యతను సాధించారు.ముఖ్యంగా సత్య హరిచంద్ర పౌరాణిక నాటకంలో హరిచంద్ర పాత్ర బాలనాగమ్మ నాటకంలో బాలవర్ధి పాత్రలో మెప్పించారు.అలాగే పూలరంగడు,కనకపు సింహాసనము, ఉష్ కాకి, అన్నా చెల్లెలు,అన్నదాత తదితర నాటకాలలో ప్రధాన పాత్రలు వేసి ఆహుతులను మెప్పించారు.మిమిక్రీ కళాకారుడిగా, గాయకుడిగా నటుడిగా,కవిగా అధ్యాపకుడిగా,సుబ్బారావు వివిధ రంగాలలోరాణించారు. ప్రముఖ ప్రైవేట్ కళాశాలలో అధ్యాపకుడిగా 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.అందుకే గోపాలపురం నుంచి కొత్తపేట వచ్చి15 ఏళ్లకు క్రితమే స్థిరపడ్డారు.ఈనెల 25వ తేదీన చెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో గౌరవ డాక్టరేట్ తో పాటు భారత కళా రత్న అవార్డును సుబ్బారావు స్వీకరించనున్నారు. ఇప్పటికే ఆయన పది నేషనల్ అవార్డులను అందుకున్నారు.

ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన జేసీ

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూ)లో వివిధ నియోజకవర్గాల వారిగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్, పిఠాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్ సుందర్ రెడ్డి... ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జేఎన్టీయూలోని డా.బీఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో పిఠాపురం, మెకానికల్ ఇంజనీరింగ్ బ్లాక్‌లో కాకినాడ రూరల్, సివిల్ ఇంజనీరింగ్ బ్లాకు లో కాకినాడ పట్టణం, ఆడిటోరియంలో పెద్దాపురం నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద చేపట్టాలిసిన ఏర్పాట్లపై జేసీ ఎస్.రామ్‌సుందర్ రెడ్డి..ఆర్వోలకు పలు సూచనలు చేశారు. తొలుత ఆయన పిఠాపురం నియోజకవర్గం నియోజకవర్గానికి సంబంధించి డా. బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో భద్రపరిచిన స్ట్రాంగ్ రూమును పరిశీలించారు.ఈ పర్యటనలో జేసీ వెంట కాకినాడ

పట్టణ, కాకినాడ రూరల్, పెద్దాపురం నియోజకవర్గాల ఆర్వోలు జె.వెంకటరావు, ఇట్ల కిషోర్, జే.సీతారామరావు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యాంత్రీకరణ వలన వ్యవసాయంలో రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది

-వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.డి.సాయి గంగాధరరావు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : వ్యవసాయ సాగు సమయంలో రైతులు యాంత్రీకరణ వినియోగం వలన పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వ్యవసాయ కళాశాల ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రోఫెసర్ డా.డి.సాయి గంగాధరరావు అన్నారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ కళాశాల, రాజమండ్రి అసోసియేట్ డీన్ డా.కె.వి.రమణ మూర్తి ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సేవా పథకం ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా దొమ్మేరు గ్రామంలో ఆరవ రోజు వ్యవసాయంలో యాంత్రికరణ మరియు ఎలుకల నివారణకై యాజమాన్యంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.డి.సాయి గంగాధరరావు మాట్లాడుతూ యాంత్రీకరణ వలన వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని అన్నారు.మూడు నుండి నాలుగు సంవత్సరాలకొకసారి నేలను సబ్ సాయిలర్ తో దున్నటం వలన నేలలో ఉన్న పోషకాలు ఉపరితలంలోకి చేరి మొక్కకు అందుతాయని మరియు మొక్కల యొక్క వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే వివిధ యంత్రాలు ప్రదర్శిస్తూ వాటి యొక్క పని తీరు గురించి రైతులకు వివరించారు. అనంతరం ఎలుకల నివారణ కై విషపు ఎర తయారు చేసే విధానాన్ని డా.డి.అనూష రైతుల సమక్షంలో ప్రదర్శన ద్వారా వివరించడం జరిగింది. ఎలుకల సమగ్ర నివారణకై రైతులు సామూహిక విధానాలను అవలంభించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.కె.దక్షిణ మూర్తి, డా.సి.హెచ్.సునీత, డా.కె.రవికుమార్, గ్రామస్తులు మరియు వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో అంతా డ్రోన్స్‌తోనే సమాచార సేకరణ

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యాసలపు సూర్యారావు భవనంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ బుధవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. విద్యార్థులకు డ్రోన్స్ వినియోగంపై అవగాహన కోసం ప్రాథమిక అంశాలును వివరించారు. 6 నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు జమీల్ ఆలీ మిత్రులతో కలసి డ్రోన్ గురించి వివరించారు. క్రాఫ్ట్ ఉపాధ్యాయిని రేవతి కాగితపు పువ్వులు చేయడంలో శిక్షణ ఇచ్చారు. 1 నుండి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు ఇసుకతో కాగితాలపై ఒంటెలను తయారుచేశారు. ఎలిమెంటరి స్కూల్ విద్యార్థులకు మంజుల, నేహాలు కథలు, పాటలు నేర్పించారు. ఉదయం విద్యార్థులకు దుంగల పూజిత సూర్యశ్రీ కరాటే శిక్షణ ఇచ్చారు. నీలపాల కృష్ణ కర్రసాముపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్దా శ్రీనివాస్, అధ్యక్ష కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్, మంజుల, అమృత, సాయి, బంగారం, మణికంఠ, నేహ, రేణుక, శ్రీజ, రవి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్: పెద్దాపురం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా బుధవారం గ్రంథాలయాధికారి పాలంకి నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలలో ఎంతో పుస్తక సంపద ఉందని, దానిని సద్వినియోగం చేసుకుని ఎంతోమంది మహానుభావులు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఆర్.వెంకటేశ్వరరావు విద్యార్థులకు తెలుగు వ్యాకరణం గురించి చెప్పడం జరిగింది. అనంతరం విద్యార్థులకు కథలు చెప్పడం, పుస్తక సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

మే 24వ తేదీ నుండి జూన్ 01వ తేదీ వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

-జిల్లా వ్యాప్తంగా 25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
-హాజరుకానున్న 19,794 మంది విద్యార్థులు
-ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో పోలీసుల పరంగా పకడ్బందిగా ఏర్పాట్లు చేపట్టాలి
-డి.ఆర్ఓ జీ.నరసింహులు

రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ : మే24వ తేదీ నుండి జూన్ 01వ తేదీ వరకు ఇంటర్ మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభంకానున్నాయని డి.ఆర్.ఓ, జీ.నరసింహులు అన్నారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టర కార్యాలయంలోని డిఆర్వో ఛాంబరులో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై డిఆర్వో నరశింహులు, జిల్లా కలెక్టరు డా.కే.మాధవీలత ఆదేశాలు మేరకు జిల్లా కమిటీ సభ్యులు, విద్యా, రెవిన్యూ, పోలీసు, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఏపియస్ ఆర్‌టిసి,పోస్టల్ తదితర శాఖల అధికారులతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డిఆర్వో నరసింహులు మాట్లాడుతూ మే 24నుండి జూన్ 01వ తేదీ వరకు ఇంటర్మీ డియేట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంట ర్ మొదటి సంవత్సరం ఉ.9.00 గంటల నుంచి మ.12.00 గంట ల వరకు, ఇంటర్ రెండవ సంవ త్సరం మ. 2.30 గంటల నుండి సా.5.30 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో25 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, వీటిలో మొదటి, రెండవ సంవత్సరానికి సంబంధించిన మొత్తం 19794 మంది విద్యా ర్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ కింద 14788 మంది, ఒకేషనల్ కింద 801 మంది, విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఇంట ర్మీడియట్ రెండవ సంవత్సరం జనరల్ కింద 3624 మంది, ఒకేషనల్ కింద 581 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యార్థిని, విద్యార్థులు హాల్ టికెటు, గుర్తింపు ఐడి కార్డుతో పరీక్షకు గంట ముందు హాజరు కావాలన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పరీక్ష సమయానికి కంటే ఒక గంట ముందు పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని అన్నారు. నిరంతరాయంగా విద్యుత్తు ఉండేలా చూసుకోవా లని, మొబైల్ ఫోన్లు, కాలిక్యు లేటర్లు, ఐప్యాడ్, బ్లూటూత్, పేజర్ లేదా ఇంట్రాక్ట్ ప్రోగ్రామింగ్ చేయగల ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రానికి అనుమతి లేదని తెలిపారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సరఫరా, పూర్తి స్థా యి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వైద్య శిబిరా లు ఏర్పాటు చేసి, ఓఆర్ యస్ ప్యాకెట్లు ఉంచాలని వైద్య అధి కారులను ఆదేశించారు. జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఉన్న సందర్భంలో పరీక్షలు జరిగే తేదీలలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతా లలో కంప్యూటరు సెంటర్లు, జి రాక్స్ సెంటర్లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష నిర్వహణ రోజుల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పరీక్ష సమయములకు అనువుగా రీషెడ్యూల్ చేసి బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలలో శానిటేషన్, త్రాగునీటిని ఏర్పాటు చేయాలని డిపీవో, ఆర్డబ్ల్యూయస్ అధికారులను ఆదేశించారు. పరీక్షలలో ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఆర్ఐఓ, బిఐఈ, ఎన్.ఎల్.వి.ఎల్ నరసింహం మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు: 9492226232 ఏర్పాటు చేశామని తెలిపారు. ఫ్లయింగు స్క్వాడ్ టీమ్ 1, సిట్టింగ్ స్క్వాడ్ టీం 1 ఏర్పా టు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగే విధంగా అన్ని ముందస్తు తీసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి కే.వాసు దేవరావు, డిహెచ్ఎంవో, పి. జాన్స న్ రాజు, ఎపీ ఈ పి. డీసీఎల్, ఏ ఎన్ వి ప్రసాద్, డి జి పిఓ, డి.రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నా రు.

ఓట్లు లెక్కింపునకు చురుగ్గా ఏర్పాట్లు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరంలో వచ్చే నెల నాలుగో తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు ముమ్మరగా జరుగుతున్నాయని రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. రంపచోడవరం గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేస్తున్న ఓట్లు లెక్కింపు కేంద్రాలలో చేస్తున్న పనులను రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్, రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి పరిశీలించడం జరిగింది. ముందుగా వారు స్ట్రాంగ్ రూములను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీన జరగనున్న అసెంబ్లీకి, పార్లమెంటుకు ఓట్ల లెక్కింపు కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు లోపలకి ఏజెంట్ పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఇతరులను ఎట్టి పరిస్థితుల్లోనూ కౌంటింగ్ కేంద్రాల లోపలికి అనుమతించమని ఆయన తెలిపారు. ఈసందర్భంగా రంపచోడవరం అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహల్లి మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రాల చుట్టుప్రక్కల గట్టి భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ప్రజలందరూ ఈ విషయాన్ని గ్రహించాలని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున ఎవరైనా ఎన్నికల సంఘం విధానాలను అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపురోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ గస్తీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున ఆయా మండలాల పరిధిలో విజయోత్సవాలు చేసుకోవాలని ఆయన తెలియజేయడం జరిగింది. ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేవరకు కేంద్ర బలగాలతో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, తాసిల్దార్లు ఎ.కృష్ణ జ్యోతి, నజీముల్లా, డిప్యూటీ తాసిల్దార్ కె.సుధాకర్ బాబు. సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జి.యం.యల్.నాయుడు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులు వెంటనే పూర్తి చేయాలి

-ఆర్జెడి నాగమణి

సామర్లకోట, మేజర్ న్యూస్ : నాడు నేడు పనులను ఈ నెలాఖరు నాటికి వెంటనే పూర్తి చేసి అప్పగించాలని విద్యాశాఖ కాకినాడ జోన్ 2 ఆర్జెడి జి నాగమణి ఆదేశించారు. సామర్లకోట మండలంలో బుధవారం పర్యటించారు. దానిలో భాగంగా స్థానిక ఎమ్మార్సీ భవనాన్ని సందర్శించి ఉపాధ్యాయుల సర్వీస్ రిజిస్టర్ లను, కార్యాలయ రికార్డ్ లను ఆమె పరిశీలించారు. అలాగే ఎంఈవో 2 పి పుల్లయ్య ఆధ్వర్యంలో మండలానికి వచ్చిన విద్యాకానుక స్టాక్ పాయింట్ ను ఆర్జెడి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్జెడి నాగమణి మాట్లాడుతూ నాడు నేడు పనులను ఇంకా కొన్ని పాఠశాలలో పూర్తి చేయలేదని వెంటనే పూర్తి చేసి అప్పగించాలని ఆయా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించామని తెలిపారు వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నాటికి అన్ని పాఠశాలలో తెరవనన్న కారణంగా ఈలోపులో పెండింగ్లో ఉన్న పనులు మే నెలకి పూర్తిచేసి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు ?1,59 వేల మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేయనున్నట్లు చెప్పారు ప్రస్తుతం హైస్కూల్ స్థాయి విద్యార్థులకు నోటుబుక్స్ వచ్చాయని వాటిని పరిశీలించినట్లు చెప్పారు విద్యా పథకాలకు సంభందించి రికార్డ్ లను సక్రమంగా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. విద్యా దీవెన కిట్టుల పంపిణీ విషయంలో ఎంఈవో లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్జెడి వెంట మండల విద్యాశాఖ అధికారి 1 వై శివరామకృష్ణయ్య జి టి డబ్ల్యూ స్కూలు స్టాక్ పాయింట్ హెడ్మాస్టర్ దేవప్రసాద్ సిఆర్పి లు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్లొన్నారు.

మే 24వ తేదీలో డిఈఈ. సెట్టు పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు పూర్తి

-మే 24వ తేదీ నుండి జూన్ 3 వరకు పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటలీ పరీక్షలు
-పదవ తరగతి సప్లిమెంటలీ పరీక్షలు హజరు కానున్న 9230 మంది విద్యార్థులు
-డిఆర్ఓ జీ.నరసింహులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మే 24 వ తేదీలో డి ఈ ఈ. సెట్టు పరీక్ష నిర్వహిస్తున్నట్లు , అదే రోజున పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు కూడా ప్రారంభం కానున్న దృష్ట్యా అధికారులు పూర్తి సమన్వయం తో కలిసి పనిచేయాలని జిల్లా రెవిన్యూ అధికారి జీ. నరసింహులు కోరారు. బుధవారం డి.ఆర్.ఓ ఛాంబర్ లో డిఈఈ సెట్ పరీక్ష, పదో తరగ ఓపెన్ స్కూల్ సప్లిమెంటరీ పరీక్షలు, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై విద్యాశాఖ, రెవిన్యూ, పోలీసు, విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, ఏపియస్ ఆర్ టిసి, పోస్టల్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాడీఆర్వో జి.నరసింహులు మాట్లాడుతూ మే 24వ తేదీన ఒకరోజు డి. ఈ ఈ. సెట్ పరీక్ష ను రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టి ట్యూషన్స్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల కోసం మొత్తం 539 మంది హాజరవుతున్నారని తెలిపారు. ఉదయం 10 గంట ల నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. మే 24వ తేదీ నుండి జూన్ 3 వరకు పదో తరగతిఅడ్వాన్స్‌సప్లిమెంటరీపరీక్షలునిర్వహించడం జరుగుతోందన్నారు. పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో 44 కేంద్రాల్లో 9230 మంది విద్యా ర్థులు హాజరు అవుతున్నారని నరసింహులు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12. 45 గంటల వర కు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి, కే వాసుదేవరావు మాట్లాడుతూ ఓపెన్ స్కూలుకు సంబంధించి ఇంటర్ సప్లమెంటరీ, పదో తరగతి సప్లిమెం టరీ పరీక్షలు జూన్ 1వ తేదీ నుండి జూన్ 8వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లాలో ఐదు కేంద్రాల్లో 1135 మంది వి ద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 3 కేంద్రాల్లో 556 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపా రు. ఈ పరీక్షలు మధ్యాహ్నం 2.30 గం టల నుండి సాయం త్రం 5.30 వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు హాల్ టికెటు, గుర్తింపు ఐడి కార్డుతో పరీక్షకు గంట ముందు హాజరు కావాలన్నారు. పరీక్షలు వ్రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పరీక్ష సమయా నికి కంటే ఒక గంట ముందు పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని అన్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాములోకి అనుమతి లేదని తెలిపారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సరఫరా, పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. అత్యవసర సేవల నిమిత్తం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో శానిటేషన్ పక్కగా ఉండాలని జిల్లా పంచా యతీ శాఖ అధికారిని, రక్షిత మంచినీటిని సరఫరా చేయా లని ఆర్డబ్ల్యూయస్ అధికారిని ఆదేశించారు. పరీక్షలలో ఎటు వంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి కే. వాసు దేవరావు, డిహెచ్ఎంవో, పి. జాన్సన్ రాజు, ఎపీ ఈ పి. డీసీఎల్, ఏఎన్‌వి ప్రసాద్, డిజిపిఓ డి.రాంబాబు, వివిధ సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత కాకినాడ లక్ష్యంగా కార్యాచరణ

- కార్పొరేషన్ కమిషనర్ వెంకటరావు వెల్లడి

కాకినాడ, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ ద్వారా కాకినాడ నగరాన్ని కాలుష్యరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు వివిధసంస్థలు, శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు తెలిపారు. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇనోవేషన్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో పర్యావరణ కార్యాచరణ ప్రణాళికపై సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వాహనాల వల్ల వచ్చేకాలుష్యాన్ని తగ్గించడంతోపాటు, అధిక విద్యుత్ వినియోగంవల్లే కలిగే అనర్థాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా సోలార్ వినియోగంపై అవగాహన పెంచడం, వేడివాతావరణాన్ని తగ్గించేందుకు పచ్చదనాన్ని అభివృద్ధి చేయడం వంటి అంశాలపై కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. అలాగే నీటి వనరులను పరిరక్షించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తరహాలో అనేక అంశాలను ప్రామాణికంగా తీసుకుని ప్రణాళికను రూపొందిస్తామన్నారు.ఈ ప్రక్రియలో కాలుష్య నియంత్రణమండలి, వాతావరణశాఖ, హైడ్రాలజీ విభాగానికి చెందిన సైంటిస్టులు, అటవీశాఖ, నగరపాలకసంస్థ అధికారులను కూడా భాగస్వామ్యం చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఫర్ లోకల్ ఎన్విరాన్‌మెంటల్ ఇన్నోవేషన్ సౌత్ ఏషియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మణికుమార్, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావుఎస్ఈ పి. సత్యకుమారి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్ ,అదనపు డిఎఫ్‌వో శ్రీనివాస్, వాతావరణ శాఖ ప్రతినిధి రమేష్‌బాబు, సైంటిస్ట్ వి.రమణ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ సందీప్‌రెడ్డి, కార్యక్రమ నోడల్ అధికారి చక్రవర్తి పాల్గొన్నారు.

24 నుంచి పది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరి పరీక్షలు

-ఉదయం 8.45 లకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- ఎంఇఓలు ప్రభాకర శర్మ, చౌదరి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి జూన్ 3వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు పెద్దాపురం మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర శర్మ, చౌదరిలు తెలిపారు. 24వ తేదిన ఫస్ట్ లాంగ్వేజ్, 25వ తేదిన సెకండ్ లాంగ్వేజ్, 27వ తేదిన థర్డ్ లాంగ్వేజ్, 28వ తేదిన మ్యాథ్స్, 29వ తేదిన ఫిజికల్ సైన్స్, 30వ తేదిన బయోలాజికల్ సైన్స్, 31వ తేదిన సోషల్ స్టడిస్, జూన్1వ తేదిన ఓ.ఎస్.ఎస్.సి. పేపర్ 1, జూన్3 వ తేదిన ఓ.ఎస్.ఎస్.సి. పేపర్ 2 పరీక్షలు పెద్దాపురం పట్టణంలో స్థానిక జె.ఎన్.ఎం. హైస్కూల్, గవర్నమెంట్ గరల్స్ హైస్కూల్ నందు ఈ పరీక్షలు నిర్వహించబడునని 365 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఎంఇఓలు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రం వద్ద ఎఎన్ఎంతో పాటు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీరోజు ఉదయం 9.30 నుండి 12.45 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఎంఇఓలు తెలిపారు.

కార్మికోద్యమ నేత పర్సాకి ఘన నివాళి

కాకినాడ,మేజర్న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు, కార్మికోద్యమ నేత, ప్రజా ప్రతినిధి మరియు రాష్ట్ర సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ పర్స సత్యనారాయణ గారి చిత్రపటానికి సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ పూలమాలవేసి 9వ వర్ధంతి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బేబీరాణి మాట్లాడుతూ బొగ్గుగని కార్మికుడిగా పనిచేస్తూ పర్స సత్యనారాయణ కార్మికులపై సాగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా, ఆకలిలేని సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అర్పించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో సిఐటియు సంఘాన్ని స్థాపించిఅనేకకార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. 3 సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా అత్యంత సాధారణ జీవితం గడిపారని, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఎందరో నూతన నాయకత్వాన్ని తయారుచేసి కార్మికోద్యమనికి అందించారని తెలిపారు.

పర్సా సత్యనారాయణ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయనకు ఘనమైన నివాళిని ఆయనకు అందించాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, రాణి, రాక్ సిరామిక్స్ కార్మికులు బి.చంద్రశేఖర్, టి.వరప్రసాద్, ఎస్.సతీష్ కుమార్, బి.రామకృష్ణ, ఎం.రామకృష్ణ, వి.సతీష్ కుమార్, వి.వి.ఎస్.సుబ్బారావు, ఎస్.గంగా ధర్, ఎ.ఎస్.ఆర్.సత్యనారాయణ, కే.శివన్నారాయన, బి.ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పరిశ్రమల శాఖ జిఎం

కాకినాడ రూరల్, మేజర్న్యూస్ : ఏపీ ప్రభుత్వ పరిశ్రమల శాఖ కాకినాడ జిల్లా జనరల్ మేనేజర్ టీ.మురళి బుధవారం రాత్రి ఏసీబీ వలలో చిక్కారు. కాకినాడ ప్రాంతానికి చెందిన శ్రీముఖ ఐస్ ఫ్యాక్టరీ యజమాని పెమ్మాడి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వల పన్ని పట్టుకున్నారు. పరిశ్రమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీ కోసం బాధితుడు జీఎంను కలిశారు. ఇందుకుగానూ రూ.2 లక్షలు మురళి డిమాండ్ చేసారు. బాధితుడు చేసేదిలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బుధవారం రాత్రి జిల్లా పరిశ్రమల కేంద్రంలో డబ్బులు తీసుకుంటుండగా జీఎంను రెడ్ హ్యాండ్‌గా అధికారులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

డిప్యూటీ సీఎం 'కొట్టు'ను కలిసిన ఎంపీ అభ్యర్థి ఉమాబాల

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన గూడూరి ఉమాబాల బుధవారం రాత్రి తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయశాఖ మంత్రి, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థులను కలవడంలో భాగంగా ఆమె తాడేపల్లిగూడెం వచ్చి కొట్టును కలిశారు. పోలింగ్ సరళి,ఓటింగ్ తీరు తదితర అంశాలపై చర్చించుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు ఓటర్లు సానుకూలం గా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని వీరు అభిప్రాయపడ్డారు.

స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతా చర్యలను పరిశీలించిన ఐజి,ఎస్‌పి

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక ఏలూరు సి.ఆర్.రెడ్డి ఇంజినీ రింగ్ కళాశాలలో ఎన్నికల అనంతరం ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలను ఏలూరు రేంజ్ ఐ.జి,జి.వి.జి అశోక్ కుమార్,జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి పరిశీలించారు. ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలలో సెక్షన్ 144 సిఆర్‌పిసి,30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నట్లుగా ఐజి వెల్లడించారు. పటిష్టమైన మూడంచెల భద్రత నడుమ బ్యాలట్ బాక్స్‌ల స్ట్రాంగ్ రూమ్స్ 24గంటలు పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతోబందోబస్తు విధులుసిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ. ప్రతి స్ట్రాంగ్ రూమ్,పరిసరాలలో సిసి టివి కెమెరాలతో ప్రత్యేక నిఘా, స్ట్రాంగ్ రూమ్‌లవద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏలూరు రేంజ్ ఐ.జి కౌంటింగ్ పక్రియపూర్తయ్యేవరకునిరంతరం అప్రమత్తంగాఉంటూ సమర్థ వంతంగా విధులు నిర్వర్తించాలని స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.